


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 189 మంగళవారం 15-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## స్థానికంపై కమలం గురి

**పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కార్యాచరణ..**

**'బీజేపీ వస్తేనే స్వర్ణ తెలంగాణ' నినాదంతో ప్రజల్లోకి**

**నేడు రాష్ట్ర పదాధికారులతో ప్రత్యేక వర్క్‌షాప్**

**జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టిన ఎన్ రాంచందర్‌రావు**



**హైదరాబాద్, జులై 14:** స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర బీజేపీ నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పంచాయతీ నుంచి మున్సిపాలిటీల వరకు పట్టు సాధించే దిశగా వ్యూహాత్మక కార్యాచరణను రూపొందిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు బీజేపీ అ?ధికారంలోకి వస్తేనే 'స్వర్ణ తెలంగాణ' సాధ్యం అన్న నినాదాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం, గ్రామీణ ప్రాంతాల్లో మండలం, నగరాల్లో డివిజన్ కేంద్రంగా కార్యక్రమాలు నిర్వహించనుంది. గ్రామాలవారీగా తమ బలం, బలహీనతలపై కూడా బీజేపీ నివేదికలను రూపొందించుకుంది. వీటి ఆధారంగా స్థానిక పార్టీ క్యాడర్‌తో సమీక్షించి అందుకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవడానికి సన్నద్ధమైంది. మంగళవారం రాష్ట్ర పదాధికారులకు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనుంది. ఏయే ప్రాంతాల్లో పార్టీకి పట్టుంది.. ఎక్కడ బలహీనంగా ఉంది.. వంటి అంశాలను ఇందులో సమీక్షించనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కూడా హాజరు కానున్నారు. మరోవైపు, రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను ఐదు జోన్‌లుగా విభజించిన పార్టీ నాయకత్వం, ఆయా జోన్‌ల పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. ఉమ్మడి హైదరాబాద్, నల్గొండ జిల్లాల నాయకులకు మంగళవారం సాయంత్రం శిక్షణా సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై బుధవారం కూడా వీరికి శిక్షణ ఇవ్వనున్నారని పార్టీవర్గాలు తెలిపాయి. స్థానిక సంస్థల్లో సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయడం ద్వారా ఆయా ప్రాంతాల్లో ఓటు బ్యాంకు పెంచుకోవచ్చని కమలనాథులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోలిస్తే తాము గణనీయంగా బలపడ్డామని భావిస్తున్న కమలనాథులు, చట్టసభల ఎన్నికల్లాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సీట్లు పెంచుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు. "గ్రామీణ ప్రాంతాల్లో చాలా చోట్ల పార్టీ కొంత బలహీనంగా ఉన్నమాట వాస్తవం. ఆ ప్రాంతాల్లో బలోపేతం కావాలి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి కూడా మాకు అభ్యర్థుల్లేరు. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు. గతంతో పోలిస్తే మెరుగుపడినా, ఇంకా చేయాల్సింది చాలా ఉంది" అని పార్టీ సీనియర్ నేత ఒకరు స్పష్టం చేశారు. పార్టీ బలహీనంగా ఉన్న జిల్లాల్లో ఒకటైన ఉమ్మడి నల్గొండ నుంచి రాంచందర్‌రావు క్షేత్రస్థాయి పర్యటనలు ప్రారంభించడం విశేషం. తొలిదశలో నల్గొండ, సూర్యాపేట జిల్లాలు, ఆ తర్వాత ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఆయన పర్యటిస్తారు. ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18, 19తేదీల్లో రాంచందర్‌రావు ఉత్తర తెలంగాణలో పర్యటించనున్నారు. 25, 26 తేదీల్లో దక్షిణ తెలంగాణ పరిధిలోని మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లే అవకాశం ఉందని పార్టీవర్గాలు వివరించాయి. కాగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కైవసం చేసుకోవడమే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ స్పష్టం చేశారు. ఇందుకోసం, పార్టీ నాయకత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబోతోందని ఆయన చెప్పారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

**మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం**

**నల్లగొండ పర్యటనలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వ్యాఖ్యలు**



**నల్లగొండ టౌన్, జూలై 14:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉందని, అయితే తాము మతపరమైన రిజర్వేషన్లను ఒప్పుకోబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత తొలిసారిగా నల్లగొండకు వచ్చిన ఆయన కార్యకర్తల సమ్మేళనం అనంతరం మీడియాతో మాట్లాడారు. 42శాతం రిజర్వేషన్లలో 10శాతం ముస్లిం రిజర్వేషన్లను (మతపరమైన రిజర్వేషన్లు) వ్యతిరేకిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు కూడా దీనిని అంగీకరించలేదని ఆయన గుర్తు చేశారు. మతపరమైన రిజర్వేషన్ల వల్ల అసలైన బీసీలకు నష్టం జరుగుతుందని రాష్ట్ర బీసీలు గుర్తించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారి కార్యకర్తలకే రేషన్‌కార్డులు ఇచ్చే ప్రయత్నం చేస్తోందని, ఇప్పటికే దళారులు రంగంలోకి దిగారని ఆయన ఆరోపించారు. నల్లగొండ గడ్డపై కుటుంబ పాలనను అంతం చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పోరాడాలని, బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాంచందర్‌రావు చెప్పారు.

# రేషన్‌కార్డు.. పేదల ఆత్మగౌరవ ప్రతీక

## 5.61 లక్షల కుటుంబాలకు కొత్త కార్డులు.. 3.10 కోట్ల మందికి సన్నబియ్యం



- దండగన్న సాగును పండగ చేశాం..
- రైతుల ప్రతి ధాన్యపు గింజనూ కొన్నాం
- మహిళలను ఆర్టీసీ బస్సుల యజమానులను చేశాం
- ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లయ్యే నాటికి నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుచేసి తీరుతాం
- ప్రాజెక్టుల నాణ్యతపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా?.. 2034 దాకా కాంగ్రెసదే అధికారం
- సూర్యాపేట జిల్లాలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఇది తెలంగాణ చరిత్రలో నిలిచిన రోజు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**నల్లగొండ, సూర్యాపేట, జూలై 14:** తెలంగాణలో ప్రభుత్వం అందించే రేషన్‌కార్డు కేవలం సరుకులు అందించే పత్రం మాత్రమే కాదని, పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆకలి తీర్చే ఆయుధమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కానీ, గత పదేళ్ల పాలనలో బీఆర్ఎసకు ఏనాడూ పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వాలని, సన్నబియ్యం అందించాలన్న ఆలోచన కూడా రాలేదని ఆరోపించారు. తాము మాత్రం రాష్ట్రంలో 26 లక్షల మందికి రేషన్‌కార్డులు ఇచ్చామని, 5.61 లక్షల కొత్త కార్డులు ఇస్తున్నామని తెలిపారు. 3.10 కోట్ల మందికి రేషన్‌ద్వారా సన్నబియ్యం అందించి వారి కడుపు నింపుతున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో బెల్టుషాపులు తెరిస్తే.. తాము రేషన్ షాపులు తెరుస్తున్నామని చెప్పారు. పేదలు సన్నబియ్యం అన్నం తింటుంటే.. బీఆర్ఎస్ నాయకులు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణంలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం రేవంత్ మాట్లాడారు. దండగ అన్న వ్యవసాయాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పండగ చేశామన్నారు. ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడమే కాకుండా రూ.500 బోనస్ ఇచ్చామని, 25,55,965 మంది రైతులకు రూ.25 వేల కోట్లు వెచ్చించి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే 1.50 కోట్ల ఎకరాలకు, 70 లక్షల మంది రైతులకు రూ.9 వేల కోట్ల రైతుభరోసా అందించి మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. అంతేకాకుండా రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ కొన్నామని, దేశంలోనే అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలో 2.85 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి రికార్డు సృష్టించామని అన్నారు.

## హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

**త్రిపుర హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టుకు బదిలీ**

**త్రిపుర సీజేగా జస్టిస్ ఎం.ఎస్.రామచందర్ రావు నియామకం**



**న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై 14**
తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) నియమితులయ్యారు. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు చీఫ్ జస్టిసగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనను తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ సోమవారం కేంద్రం నోటిఫికేషన్ జారీచేసింది. ఆయనతో పాటుగా దేశంలో నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను బదిలీ చేస్తూ, ఐదు హైకోర్టులకు కొత్త సీజేలను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు ఇచ్చారు. తెలంగాణతో పాటు త్రిపుర, మద్రాస్, రాజస్థాన్ హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులు బదిలీపై రానున్నారు. మధ్యప్రదేశ్, ఝార?ండ్, కర్ణాటక, గువాహటి, పట్నా హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు. జస్టిస్ ఏకే సింగ్‌ను తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం మే 26న సిఫారసు చేసింది. దానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది. అంతకుముందు చీఫ్ జస్టిసగా పనిచేసిన అలోక్ అరాధే బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ అయినప్పటి నుంచి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జస్టిస్ సుజోయ్‌పాల్‌ను బదిలీ చేసింది.

# "తీన్మార్ మల్లన్న పై దాడి"


## లో పాల్గొన్నోళ్లంతా దాదాపు బీసీలే...

- అగ్రకుల ఆధిపత్యం దరహంకార దాడి
- బీసీ లపై బీసీ లను ఉసికొలుపుతూ బీసీల సామాజిక రాజకీయ చైతన్యాన్ని పక్క దోవ పట్టించే దుశ్చర్య గా బావించాలి
- బీసీ నాయకులు జాజుల శ్రీనివాస్

"తీన్మార్ మల్లన్న పై దాడిలో పాల్గొన్న వారంతా దాదాపు బిసిల తో పాటు ఎస్సీలు ఎస్టీలే అనేది షోష నీయం అని బీసీ సంక్షేమ సంఘ నాయకులు జాజుల శ్రీనివాస్ అన్నారు

ఓ మీడియా ఛానల్ ఇంటర్వ్యూలో తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడి గురించి జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ..బీసీ ల్లో మధ్య అల్లర్లను వైషమ్యాలు సృష్టించి బీసీల సామాజిక రాజకీయ చైతన్యాన్ని పక్కదోవ పట్టించే చర్యగా తెలంగాణ సమాజం అర్ధం చేసుకుంటుంది అన్నారు"

5 లో..






## నాకు రక్తం బలి కావాలి..

## లేదంటే అల్లకల్లోలమే!

- మహమ్మారి వస్తుంది.. అగ్ని ప్రమాదాలూ ఉంటాయి
- ఈ ఏడాది కూడా వర్షాలు బాగా కురుస్తాయి - రంగంలో మాతంగి స్వర్ణలత భవిష్య వాణి



**సికింద్రాబాద్, జూలై 14:** బోనాల జాతరను సాకలు పోసి బాగా చేసినా.. ప్రతిసారి చేసినట్లే ఈసారి కూడా పొరపాటు చేశారని రంగం కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత మండిపడ్డారు. తనకు రక్తం బలి కావాలని, లేకపోతే అల్లకల్లోలం జరుగుతుందని హెచ్చరించారు. 'మీరు మాత్రం ఆరగిస్తారు.. నాకు మాత్రం బలి ఇవ్వరా?' అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో మహమ్మారి వస్తుందని, అగ్ని ప్రమాదాలు జరుగుతాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బోనాల జాతర సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో సోమవారం ఉదయం రంగం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. తనకు పూజలు సరిగా నిర్వహించాలని.. అలా చేయకపోతే రక్తం కక్కుకొని చస్తారని, పూజలు సరిగా నిర్వహించకపోవడం వల్లే మరణాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది తన కోరికలు చెబుతున్నానని, అయినా పండుగ సందర్భంగా ఏదో ఒక ఆటంకం కల్పిస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు వారాల పాటు తనకు పూజలు చేసి, సాక పోసి ఆనందపరచాలన్నారు. తన రూపాన్నిపెట్టడానికి కూడా అడ్డు పడుతున్నారని అన్నారు.. తనను మొక్కే వాళ్లు ఉండాలని, నిందలు వేసే వాళ్లు ఉండకూడదన్నారు. తనను కొలిచే వారికి ఎప్పుడూ తోడుగా నిలబడతానని చెప్పారు. ఈ ఏడాది కూడా వర్షాలు బాగా కురుస్తాయని చెప్పారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే ఉపాధ్యాయుల పదోన్నతులు చేవట్టాలి

### - టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్




**తొలి సమయం పెద్ద వంగర జులై 14**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పెద్ద వంగర మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల సందర్శన సమయంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెలలో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్, మరియు ప్రిన్సిపాల్ సెక్రెటరీ గారి మార్గ దర్శకాలకు అనుగుణంగా అన్ని జిల్లాల్లోని D.E.O. కార్యాలయాల్లో ప్రధానోపా ధ్యాయుల పదోన్నతికి అర్హులైన టీచర్స్ నుండి సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి కావడం జరిగింది.ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యలో నాణ్యత పెంచాలని భావించి పదోన్నతులు ఇవ్వాలి . ఇట్టి పదోన్నతులు స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసి పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడాలని వారన్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కులాల వారీగా కాకుండా శాస్త్రీయ ఆలోచన విధానంతో కూడిన కామన్ స్కూల్ విధానాన్ని ఇచ్చట అమలు చేయాలని వారు అన్నారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల వ్యవస్థను నిర్వీర్యం చేసే తెలంగాణ పబ్లిక్ స్కూల్ మరియు తెలంగాణ ఫౌండేషన్ స్కూలుల ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ప్రస్తుత పాఠశాలలనే సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ గా ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారుఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య, జిల్లా శాఖ కార్య దర్శి పెండ్లి రవీందర్ రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు చిక్కాల సతీష్,వల్లాల.శ్రీనివాస్, యుగంధర్ ,ఎల్లగౌడ్ ,మురళి,దయాకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి దశలవారీ చర్యలు మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం వరంగల్ జూలై 14**
పరిగి బోనాల పండుగను పురస్కరించుకొని పరిగి పట్టణంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డితో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారికి హారతులు సమర్పించి, రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. బహార్ పేట్ %ాజ% కాలనీలో పోచమ్మ తల్లి గుడి, %దీజ% కాలనీలో మైసమ్మ తల్లి గుడి, %ాజ% కాలనీలో శ్రీ సీతారామాలయ కళ్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల ద్వారా రూ.5 లక్షల చొప్పున మంజూరయ్యాయి.మంత్రి సురేఖ మాట్లాడుతూ, "రాష్ట్రంలోని ఆలయాలను సమూలంగా అభివృద్ధి చేస్తాం. దశలవారీగా చర్యలు తీసుకుంటూ, ఆలయాల సౌందర్యం, సౌకర్యాల పెంపుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అన్నారు. తొలి విడతలో పరిగి నియోజ కవర్గంలోని 8 ఆలయాలకు రూ.1 కోటి 14.50 లక్షలు మంజూర య్యాయని తెలిపారు మునుపటి ప్రభుత్వాల కాలంలో ఆలయాల పట్ల నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించిన మంత్రి, ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసానికి ప్రతిరూపమైన దేవాలయాలను అభివృద్ధి చేయడం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వం గ్రామాల ఆధ్యాత్మిక వాతావరణాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తోంది. భవిష్యత్తులో మరిన్ని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం" అన్నారు.వన మహోత్సవంలో భాగంగా మొక్కల నాటకంఅ తరువాత శ్రీనివాసనగర్ కాలనీలో జరిగిన వన మహోత్సవంలో మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొక్కలు నాటి పచ్చదనం పెంపు కోసం అందరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. "పచ్చద నంతోనే వాతావరణ సమతుల్యత సాధ్యమ వుతుంది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని కాపాడాలన్న బాధ్యత తీసుకోవాలి" అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూలై 14**
జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి , హౌసింగ్ పీడీ గణపతి పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరి ంచారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణిలో మొత్తం 150 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 58, పిడి హౌసింగ్ 25, జి డబ్ల్యూ ఎం సి 13 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 54 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి లో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిబిసిడివో పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ ఎక్స్గ్రేషియాలు వెంటనే విడుదల చేయాలి

### డిమాండ్ చేసిన కల్లుగీత కార్మిక సంఘం



**తొలి సమయం వరంగల్ జూలై 14**
వరంగల్ రాష్ట్రంలోని గీత కార్మికులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న ఎక్స్గ్రేషియాలను తక్షణమే విడుదల చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధిత కుటుంబాలతో కలసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "రాష్ట్రవ్యాప్తంగా 12 కోట్ల 90 లక్షల రూపాయల విలువైన ఎక్స్గ్రేషియాలు పెండింగ్‌లో ఉన్నాయి. మృతుల కుటుంబాలకు, శారీరకంగా దెబ్బతిన్న బాధితులకు ఆర్థికంగా వెంటనే సాయాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం," అని తెలిపారు. సేఫ్టీ మోకులను కూడా అన్ని గీత కార్మికులకు వెంటనే అందించాలని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం జూలై 14న లష్కర్‌గుడా లో ఇచ్చిన హామీ ఇంకా అమలు కాలేదని వారు విమర్శించారు. వచనం ఇచ్చి ఏడాది దాటినా నిధులు విడుదల కాకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తూ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.నిరసన అనంతరం వినతిపత్రాన్ని కలెక్టరేట్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర సుధాకర్ గౌడ్, వల్లాల గంగాధర్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు మోడం రాజేందర్ గౌడ్, కోతి సాంబరాజు గౌడ్, సారా వెంకటేష్ గౌడ్, చిర్ర నర్సింగ్ గౌడ్, గట్టు శ్రీధర్ గౌడ్, సహా బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

### దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం ద్వారా స్వయం ఉపాధి ఋణాల దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతల్లి లెనినా**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 14**
దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం (ఎకనామికల్ రిహాబిలిటేషన్ స్కీం) క్రింద జిల్లా లో గల దివ్యాంగులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడం కొరకు ఋణాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గాను 100% రాయితీతో 50,000/- వేల చొప్పున 27 యూనిట్లు, 80% రాయితీతో లక్ష రూపాయల (01) యూనిట్, 60% రాయితీతో మూడు లక్ష రూపాయల (01) యూనిట్ మంజూరు చేసినారు. కావున అర్హులైన దివ్యాంగులు tgobmms. cgg.gov.in వెబ్ సైట్ నందు ఈ నెల తేది:14-07-2025 నుండి 31-07-2025 లోపు ఆన్లైన్ నందు



దరఖాస్తు చేసుకొనవలసినదిగా శ్రీమతి. స్వర్ణలత లేనినా, జిల్లా సంక్షేమ అధికారి, స్త్రీ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు తెలియజేయడం జరిగినది .ఇతర వివరాలకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించగలరు.

# అక్రమ ఇసుక మాఫియాను అరికట్టాలి

### తాహసిల్దార్ కి వినతి పత్రం సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ జూలై 14**
సుజాతనగర్ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో గల వేపల గడ్డ గ్రామంలో ఎదుర్ల వాగు దగ్గర ఉన్న స్మశాన వాటిక స్థలంలో ఇసుక మాఫియా అడ్డాగా మారిందని దీన్ని అధికారులు వెంటనే అరికట్టాలని సీపీఐ ఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ తాహాసిల్దార్ నీ కోరారు చేశారు. సోమవారం స్థానిక సుజాతనగర్ తహసిల్దార్ కి ఈ అక్రమ ఇసుక తవ్వకాలను రవాణా చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఇసుక రవాణా ను అధికారులు అడ్డుకోకపోతే వారే ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున దీనిపై ధర్నా రాస్తారోకో చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లగోపు.పుల్లయ్య,ఉడుగుల శ్రీకాంత్,బచ్చలికూర శ్రీను, శ్రీధర్ రాజు కొంపల్లి అయిలయ్య, నాగరాజు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# తొర్రూరు మండల మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### చికటాయపాలెం రైతు కోఆర్డినేటర్ మహమ్మద్ సయ్యద్ అబ్బాస్



**తొలి సమయం తొర్రూరు జూలై 14**
తొర్రూర్ మండలం మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ నాయకులు కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాల దాట్లలో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు



**తొలి సమయం దంతాలపల్లి జులై 14**
దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల దాట్లలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆషాడ మాస గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో ఈ వేడుకను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గోపు అనిత కుమారి, కే కవిత మాట్లాడుతూ విద్యార్థులకు ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించడం జరిగింది.గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తుందని, చర్మవ్యాధుల భారీ నుండి కాపాడుతుందని, గోర్ల బలోపేతానికి కృషి చేస్తుందని , ఒత్తిడిని తగ్గించడానికి మరియు శరీర శక్తిని సమతుల్యం చేయడానికి సహాయపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే పాషా, ఉపాధ్యాయులు చింతల సురేష్, జి అనిత, కే రవీందర్, కే కవిత , స్కావెంజర్ ఉమా , విద్యార్థులు పాల్గొన్నారు

# ఎంపి మల్లు రవి పుట్టినరోజు వేడుకల్లో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు

**తొలి సమయం పెబ్బేర్**



నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పుట్టినరోజు సందర్భంగా సోమవారం వారి నివాసంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, గంధం రాజశేఖర్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యాపర్ల రాంరెడ్డి,దయాకర్ రెడ్డి,సైకిల్ సత్యనారాయణ, సద్దాం,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో
- ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు



**తొలి సమయం వరంగల్ జూలై 14**

హనుమకొండ: ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవిం చారు .తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాకు చెందిన ప్రజలు 206 అర్జీలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించడంలో అధికా రులు ఆలస్యం చేయొద్దన్నారు. ప్రజావాణి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీసీలు ఏకం కావాలి “ఛలో హైదరాబాద్” ను విజయవంతం చేయాలి




**తొలి సమయం వరంగల్ జూలై 14**

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమ కొండ జిల్లా కార్యాలయం నందు వెనుకబడిన తరగతుల ప్రజాప్రతినిధుల వేదిక నిర్వహిస్తున్న హలో బీసీ చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్ ను సోమవారం రోజున ఆయన ఆవిష్కరించారు .ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... బీసీలతో కాంగ్రెస్ ఓట్ల రాజకీ యంగా, 2023 సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీల ఓట్లు దండుకొని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కానీ నేడు బీసీ ల రిజర్వేషన్లు అమలు చేయమంటే మాత్రం నాటకాలు ఆడుతోందని అన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు బడ్జెట్లో 20 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... గడిచిన రెండు బడ్జెట్లలో కేవలం 7 వేల కోట్లు, 9 వేల కోట్ల లోపు మాత్రమే కేటాయించిందని వివరించారు.కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా మోసం చేస్తుందని, కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టేందుకు బీసీలందరూ ఏకమై సమర శంఖం పూరించాలని సూచించారు.జులై 15 న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన బీసీల మహాధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీసీలందరూ హాజరుకావాలని కోరారుపోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, బీసీ నాయకులు పులి రజినీకాంత్ ముదిరాజ్, నరెడ్ల శ్రీధర్, దూలం వెంకన్న గౌడ్, గందు అశోక్ యాదవ్, మూటిక రాజు యాదవ్, గంద్రకోట రాకేష్ యాదవ్, బుద్దె వెంకన్న పెరుక, పోలపెల్లి రామ్మూర్తి రజక, గుల్లపెల్లి వీరాస్వామి నయీ బ్రాహ్మణ, పబ్బోజు శ్రీకాంత్ చారి, రాజ్ కుమార్, పబ్బతి రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పరామర్శకు కృతజ్ఞత తెలిపిన కొండమీది రాజన్ బాబు

**తొలి సమయం వరంగల్ జూలై 14**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 40వ డివిజన్ ఉర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన కన్నతల్లి ఫౌండేషన్ %ఽ% వృద్ధాశ్రయమం చైర్మన్, తెలంగాణ న్యూస్ వరంగల్ జిల్లా ప్రతినిధి కొండమీది రాజన్ బాబు తల్లి కొండమీది అనంతమ్మ గురువారం దివంగతమైన విషయం తెలిసిన అనంతరం పలువురు జర్నలిస్టులు వారి నివాసానికి చేరుకొని రాజన్ బాబును పరామర్శించారు.ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు (EC), ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రముఖ మీడియా ప్రతినిధులు పరామర్శలో పాల్గొన్నారు. పాల్గొన్న వారు:A1TV స్టాఫ్ రిపోర్టర్ కమటం వేణుగోపాల్V5 న్యూస్ ఉమాశంకర్TV9 - పెరుమళ్ల మధుసూదన్TV5 - బండి రవిABN - వెలిశాల పూర్ణచందర్HMTV - అమీంV6 న్యూస్ నాగపురి నాగరాజుSSC న్యూస్ హరినాథ్SITI కేబుల్ చైతన్యPublic TV - కృష్ణNRS న్యూస్ శ్యామ్ తదితరులు.ప్రముఖ మీడియా ప్రతినిధుల



పరామర్శ పట్ల కొండమీది రాజన్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కష్ట సమయంలో మద్దతుగా నిలిచిన విలేకరుల పట్ల ఆత్మీయంగా స్పందించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలి

## సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు




**తొలి సమయం పెబ్బేరు**

కనీస వేతనం నెలకు . 26,000 చెల్లించాలి. కాంట్రాక్ట్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు జిల్లా 4 వ మహాసభలు పెబ్బేరు అంబేద్కర్ చౌరస్తా నుండి సుభాష్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా సహార ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభను సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు. చుక్క రాములు. పాలడుగు భాస్కర్లు మాట్లాడుతూ.....ఉపాధిని అవుట్సోరి ్సంగ్ చేయడం, స్థిర-కాల ఉపాధిని తీసుకురావడం ఆమోదయోగ్యం కాదు. అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం రూ.9000 చెల్లించాలి. వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. గిగ్ వర్కర్లు, మత్స్యకారులు, గృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు, దుకాణ దారులు, మోటారు కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం, క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ ఉండేలా చూడాలి.ఎన్.పి.ఎస్-యు.పి.ఎస్ ని రద్దు చేసి పాత చట్టబద్ధమైన పెన్షన్ను పునరుద్ధరించాలి. పిఎఫ్, బోనస్పై ఉన్న అన్ని పరిమితులను తొలగిం చాలి. గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి.దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ను నమోదు చేసు కోవాలి. సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐ.ఎల్.ఒ కన్వెన్షన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోది ంచాలి.ద్రవ్యోల్బణాన్ని నియంత్రి ంచాలి. ఆహార పదార్థాలు, మందులు, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహా యించాలి. వంట గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపాలి. జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిలిపివే యాలి. ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలి. బొగ్గు, ఇతర గనుల నుండి వచ్చే లాభాలలో 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం, ముఖ్యంగా రైతులు, గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలి .ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫార్సు ప్రకారం (సి2 ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. విత్తనాలు, ఎరువులు, విద్యుత్తుపై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలి. పంటల బీమాను ప్రవేశపెట్టాలి. రుణ బాధ్యతను రద్దు చేయాలి. కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రా త్మక పోరాటం నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన అన్ని లిఖితపూ ర్వక హామీలను వెంటనే అమలు చేయాలి.విద్యుత్ సవరణ చట్టం- 2022ని రద్దు చేయాలి. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణను విరమించుకోవాలి. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి.ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. సంవత్సరానికి 200 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలి. రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి.అందరికీ ఉచిత విద్యను అందించాలి. ఆరోగ్య సంరక్షణ, తాగు నీరు, పారిశుధ్యం, గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలి. 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి.అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్.ఆర్.ఎ) కఠినంగా అమలు చేయాలి. జీవ వైవిధ్య చట్టం, 2023-అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలి. అటవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత ్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణల న్నిటినీ తొలగించాలి. తద్వారా అటవీ భూమిని రక్షించాలి. భవన నిర్మాణ కార్మికులు, స్కీమ్ వర్కర్లను ఇ.ఎస్.ఐ పరిధిలోకి తీసుకురావాలి. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదు చేసుకున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి ఆరోగ్య బీమా, ప్రసూతి ప్రయోజనాలు వంటి సహాయక చర్యలు అందిం చాలి. ఇంటి పనివారికి ఐ.ఎల్.ఒ సిఫార్సులను వర్తింపజేయడం ద్వారా ఉద్యోగ భద్రతను కల్పించేలా చట్టం రూపొందించాలి .బిలియనీర్లపై కార్పొరేట్ పన్ను, ఇతర మూలధన పన్నులను పెంచడం ద్వారా సామాజిక సంక్షేమ ానికి డబ్బును సేకరించాలి.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, సాంస్కృతిక బహుళత్వం, భాష, సమానత్వం వంటి వాటిని దెబ్బ తీసే, దేశ సమాఖ్య దెబ్బ తీసే చర్యల ను కేంద్ర ప్రభుత్వం విధానాలు కందిస్తున్నాం ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ జయలక్ష్మి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టాంజనేయులు జిల్లా అధ్యక్షులు మండల రాజు గారు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, సూర్యవ ంశం రాము, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మహమూద్, సునీత, గంధం మదన్, నిక్సన్, బుచ్చమ్మ, ఉషన్న, దేవన్న, ఆహ్వాన సంఘం అధ్యక్షులు బాలయ్య, శారద,

# ఎంపీ వ్యక్తిగత సహాయకులు రవీందర్‌ని పరామర్శించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య



**తొలి సమయం వరంగల్ జూలై 14**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో ఎంపీ డా.కడియం కావ్య గారి వ్యక్తిగత సహాయకులు చెంగల రవీందర్ గారి తండ్రి కి”శే” చెంగల మొగిలియ్య గౌడ్ గారు ఇటీవల మరణించడంతో నేడు వారి స్వగృహానికి చేరుకుని మొగిలియ్య గౌడ్ చిత్ర పటానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య - డా.నజీర్ దంపతులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గేద, ఆవు పాల కంటే మేక పాలు శ్రేష్టం

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 14**




గేద, ఆవు పాల కంటే మేకపాలు ఎంతో శ్రేష్టమైనవి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ నందు మహిళా శక్తి క్యాంటీన్ లో మేకపాల విక్రయ స్టాల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులతో ముచ్చటించి మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా వారు విక్రయిస్తున్న ఆహార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం వారు ఇచ్చిన మేకపాలను త్రాగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల కు వెళ్లే విద్యార్థులకు తప్పనిసరిగా మేకపాలు త్రాగించాలని ఇవి ఎంతో శ్రేష్టమైనవి మరియు స్వచ్ఛమైనవి అని అన్నారు. జిల్లావ్యాప్తంగా రెండు లక్షల మేకలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మార్కెట్లో గేద, ఆవు పాలు లీటర్ 80 రూపాయల వరకు ధర ఉన్నదని అదే ధరకు మేకపాలు కూడా విక్రయించవచ్చని ఇవి ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. జిల్లాలోని రైతులు ముందడుగు వేసి లీటర్ నుండి ప్రారంభించినప్పటికీ రైతులకు 3000 నుంచి 4000 రూపాయలు అదనపు ఆదాయం కూడా లభిస్తుంది అన్నారు. ఈ మేకపాలను విక్రయించడం ప్రారంభించడం ద్వారా జిల్లాలో సంవత్సరానికి 50 కోట్ల వ్యాపారానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలో మేకల పెంపకానికి పశు గ్రాసానికి అనువైనది అన్నారు. నగరాల్లో మేకపాలతో పన్నీరు, చీజ్ వంటివి తయారుచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని మన ప్రాంతంలో కూడా వీటిని వినియోగించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని రైతులు ఈ దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్లు ఆనందరావు, బాలకృష్ణ, రామకృష్ణ మరియు సంతోష్, గోపాలమిత్ర సత్యనారాయణ మరియు మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోన్ టిక్ కొలిమి విధానంలో బయోచార్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**తొలి సమయం మద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి జూలై 14**

చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ లోని డంపింగ్ యార్డ్ లోని సెగ్రిగేషన్ షెడ్ లో మట్టి మరియు మట్టి ఇటుకలతో నిర్మించిన కోన్ టిక్ కొలిమినందు ఎండిన సర్కారు తుమ్మ, చెట్ల కొమ్మలు చిన్న చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయోచార్ తయారు చేసే ప్రక్రియను పరిశీలించారు. ఈ విధంగా తయారైన బయోచార్ ( జీవ బొగ్గు )ను గోమూత్రం మరియు గోవు పేడ లో కొన్ని రోజులు నిలువ ఉంచి, ఆరబెట్టి,పొడిచేసి పంటలకు సేంద్రియ ఎరువుగా వాడితే భూసారం అభివృద్ధి అవుతుందని, అధిక దిగుబడులు పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీలలో గృహముల నుండి, షాపుల నుండి చెత్త సేకరించేటప్పుడు తడి చెత్త పొడి చెత్తగా వేరువేరుగా సేకరించాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లోని సెగ్రి గేషన్ షెడ్లలో తయారుచేసిన( కూరగాయ వ్యర్థాలు ) కంపోస్ట్ ఎరువును కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుభాషిని, డిఎల్పిఓ ప్రభాకర్ రావు, ఎంపీ ఓ సత్యనారాయణ, డి ఆర్ డి ఏ ఈ సి రాజు, ఎంఈఓ రాజేశ్వరి, ఏఈఓ మమత తదితరులు పాల్గొన్నారు.

# “తీన్మార్ మల్లన్న పై దాడి”

## లో పాల్గొన్నోళ్లంతా దాదాపు బీసీలే...

- అగ్రకుల ఆధిపత్యం దరహంకార దాడి
- బీసీ లపై బీసీ లను ఉసికొలుపుతూ బీసీల సామాజిక రాజకీయ చైతన్యాన్ని పక్క దోవ పట్టించే దుశ్చర్య గా బావించాలి
- బీసీ నాయకులు జాజుల శ్రీనివాస్

**“తీన్మార్ మల్లన్న పై దాడిలో పాల్గొన్న వారంతా దాదాపు బిసిల తో పాటు ఎస్సీలు ఎస్టీలే అనేది షోష నీయం అని బీసీ సంక్షేమ సంఘ నాయకులు జాజుల శ్రీనివాస్ అన్నారు**

**ఓ మీడియా ఛానల్ ఇంటర్వ్యూలో తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడి గురించి జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ..బీసీ ల్లో మధ్య అల్లర్లను వైషమ్యాలు సృష్టించి బీసీల సామాజిక రాజకీయ చైతన్యాన్ని పక్కదోవ పట్టించే చర్యగా తెలంగాణ సమాజం అర్ధం చేసుకుంటుంది అన్నారు”**



**తొలి సమయం, డెస్క్ హైదరాబాద్ జులై 14:** కెసిఆర్ సమైక్యంధ్రుల పై ఉపయోగించిన బాష, పరుశ వ్యాఖ్యల మాటేమిటి! అని ప్రశ్నించారు వారి వాళ్ళ బాష, యాస, ఆహారం పై దాడి చేసారు అన్నారు లంకలో పుట్టినోళ్లు అంత రాక్షసులు అన్నాడు అని గుర్తుకు చేశారు చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని బూతులు మాట్లాడాడు అన్నారు, తెలంగాణా ఉద్యమం సమయం లో తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే లను సోనియా బూట్లు(–) అన్నాడు, వీళ్ళ మాటలకు ఇబ్బందులు పద్దోళ్ళు ఎమ్మెల్యే లు అంతా దాడులు చెయ్యాలి అనుకుంటే ఎన్నో సార్లు చెయ్యొచ్చు? అని ప్రశ్నించారు ప్రజాస్వామ్యంలో దాడులు చేస్తే సామాన్యులకు దిక్కు ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది అన్నారు.ప్రజా స్వామ్యం పై గౌరవం, నమ్మకం లేకుండా దాడులు దౌర్జన్యాలు చేస్తే, ప్రజలు ప్రతి దాడులకు దిగుతారు అన్నారు, బీసీ లంతా తిరుగు బాటు చేస్తే వెలమలు సంఖ్యలో పరంగా ఎంత శాతం ఉంటారు అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు బీసీ జర్నలిస్టులను బీసీ మేధావులను, టిఆర్ఎస్ లో ఉన్న బీసీ మంత్రులు,ఎమ్మెల్యేలను డిప్యూటీ ముఖ్యమంత్రులను కనీసం ప్రోటోకాల్ ను కూడా గౌరవించకుండా పార్టీ నుండి సస్పెండ్ చేశారన్నారు,

### బీసీ జర్నలిస్తులను వేధింపులకు గురి చేసారు...

తొలివెలుగు రఘును కిడ్నాప్ చేసి భయభ్రాంతులకు గురి చేసారన్నారు.దాసరిశ్రీనివాస్ పై థర్డ్ డిగ్రీ ప్రయోగం చేశారు అన్నారు అధికారంలోనూ, ప్రతిపక్షంలోనూ దాడులు దౌర్జన్యాలు చేస్తే తెలంగాణ సమాజం గమనిస్తుందని అన్నారు.

### ఇటీవల కవిత ఓ ఇంటర్వ్యూలో..

పదేళ్లు మా నాన్న తెలంగాణకు ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాత నేనే ముఖ్యమంత్రిని అని జోస్యం చెప్పడాన్ని గుర్తుకు చేశారు.. స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 21 మంది ముఖ్యమంత్రి అయ్యారని ఒక్క బీసీ ముఖ్యమంత్రి కూడా కాలేదని అన్నారు.. బీసీ వాదం ఎత్తుకున్న కవిత రానున్న కాలంలో టిఆర్ఎస్ నుండి బీసీని ముఖ్యమంత్రిని చేస్తాం అనదానికి నోరు రాలేదు అన్నారు, కనీసం టిఆర్ఎస్ పార్టీకి బీసీని వర్కింగ్ ప్రెసిడెంట్ నైనా చేయలేదు. అన్నారు, టిఆర్ఎస్ లో ఉన్న అనేకమంది బీసీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మంత్రులు ఉన్నారు, కవిత ఎత్తుకునే బీసీ వాదం లో వీళ్ళ భాగస్వామ్యం ఎక్కడైనా ఉన్నదా అని ప్రశ్నించారు,అన్ని తనై ఒకే కుటుంబం నడిపించే పార్టీ సామాజిక న్యాయం, బీసీ వాదం అని ఊరేగడాన్నీ తెలంగాణా సమాజం గమనిస్తోంది అన్నారు

### వీళ్ళ బీసీ వాదాన్నినమ్మి ఒకవేళ వీళ్లకు ఓట్లు వేసి గెలిపిస్తే...

కర్మగాలి వీళ్లు మళ్లీ తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీ అస్తిత్వవాదులు ప్రశ్నించే గొంతుకలు, నిటారుగా నిలబడి, సమకాలీన రాజకీయ అంశాలపై మాట్లాడే స్థాయి ఉన్న వారిని పురుగులను చంపినట్లు చంపుతారు అన్నారు,

### గత పదేళ్లలో బిఆర్ఎస్ పాలనలో..



గత 10 ఏళ్ల పాలనలో తీన్ మార్ మల్లన్న బిఆర్ఎస్ పార్టీని. కెసిఆర్ ను, కెటీఆర్ ను సంతోష్ రావును. నిక్ నేమ్స్ తో తీన్ మార్ మల్లన్న మాట్లాడి నప్పుడులేని ఆవేశం ఇప్పుడు రావడం పై తెలంగాణ సమాజం గమనిస్తోందని అన్నారు. ఇది కేవలం బీసీ ఉద్యమం రావడాన్ని జీర్ణించుకోలేకనే కవిత దాడికి పూనుకున్నదిఅన్నారు..బీసీలపై బీసీలను ఎస్సీ ఎస్టీలను ఉసిగొలుపుతూ దాడులు చెయ్యడాన్ని ఖండిస్తున్నాను అన్నారు. అంతిమంగా మహిళను తృణీకరిస్తూ అసభ్యంగా మాట్లాడితే అక్షేనీయం సమర్ధనీయం కాదు అని అన్నారు

# నిర్వీర్యం చేస్తున్న సమాంతర వ్యవస్థ

### - గ్రామాలకు నేరుగా నిధులతోనే మార్పు - ఉపాధిహామిని గ్రామాభివృద్ధికి జోడించాలి



**విజయవాడ:** గ్రామాల్లో ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నప్పటికి సమాంతర వ్యవస్థను నడపడం వల్ల గ్రామాల రూపురేఖలు మారడం లేదు. గతంలో జన్మభూమి కమిటీలను విమర్శించి న జగన్ ..తాను అధికారం చేపట్టాక వలంటీర్లను పెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. వైకాపా ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న వలంటీర్ వ్యవస్థ సర్పంచ్‌ల బాధ్యతలను విస్మరించేలా చేయడమే గాకుండా..గ్రామాల్లో వారి అజమాయిషీ లేకుండా చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చర్యలకు ఉపక్రమించడం లేదు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. అప్పుడే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించారు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న నిర్ణయంతోనే గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించడంపై నిర్నయం తీసుకోవాలి.కేంద్రం ఇందుకు ముందుకు రావాలి. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవడం సహా అనేక విషయాల్లో రాష్ట్రాలతో ప్రభుత్వం చర్చించాలి.

# గ్రామాల నిర్లక్ష్యంతోనే సమస్యలు

### దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై



ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగితేనే జాతీయ అభివృద్ధి సాధ్యమన్న కనీస పరిజ్ఞానం పాలకులకు లేకుండా పోతోంది. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున్న ప్రోత్సహించే కార్యాక్రమాలు చేపట్టడం లేదు. దీంతో ఉద్యోగాల కోసం ప్తి ఒక్కరూ పట్టాణలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నది చాణుక్యుడి కాలం నుంచి అమల్లో ఉంది. చాణుక్యుడు ఈ సూత్రం ఆధారంగానే గ్రామాలను బలోపేతం చేయాలని సూచించారు. ఆయన అర్థ శాస్త్రంలో ఎలాంటి ఆర్థిక వ్యవస్థ అవసరమో సూచించారు. ఎలాగైతే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుందో తెలిపారు. కానీ పాలకులు దానిని పాఠ్యపుస్తకాల్లోంచి తీసేసారు. తమ మెదళ్లోంచి తీసేసారు. దాన్ని అమలు చేయాలన్న విషయాలను మరిచారు. నిజానికి దేశం బాగుడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ది చెందాలి. వ్యవసాయం అందుకు ఆలంబన కావాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ద వ్యవసాయ అనుబంధరంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. దీనికితోడు గ్రామాల్లో ఏం జరగాల్లో ఇక్కడి నుంచి రిమోట్ ద్వారా నిర్దేశించడం, కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించడం వంటి చర్యల కారణంగా ఇంకా వలసలు పెరిగి పట్టణాలపై ప్రజలు ఆధారపడు తున్నారు. ఈ కారణంగానే గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు రావడం లేదు. ఈ కారణంగానే గ్రామాల్లో కూలీల సమస్య తీవ్రంగా మారింది. గ్రామాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారు. దీంతో పట్టణాలపై భారం పడుతోంది. దీనిని ప్రభుత్వాలు గమనించడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థను బలోపే తానికి గ్రామాలు యూనిట్‌గా సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎం పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామాలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను మింగుతున్న వైనం సరికాదు. గ్రామాలపై ఇక్కడ పెత్తనం చేయడం వల్ల అవి అభివృద్ధి చెందడం లేదు. గ్రామాలను స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహించాలే తప్ప కర్రపెత్తనం చేయడం సరికాదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేక పోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహి తంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో లక్ష్యాన్ని సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. సర్పంచ్‌లకు అజమాయిషీ ఉండాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయార య్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. తాజాగా కరోనా ఇంకా విజృంభించడానికి పరిశుభ్రతా లోపం కూడా కారణంగా చూడాలి. కరోనాలాంటి వైరస్‌లను అరికట్టాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు,పొలం ప్రాంతాలు, గ్రామ శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తు న్నాయి. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్దకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. మురుగునీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. పారిశుద్య కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో కొంత మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో దీని కార్యక్రమం సాగడం లేదు. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామ స్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. వారికి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం లేదు. ఇకపోతే అనేక పథకాలకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నా ఫలితం మాత్రం కానరావడం లేదు. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి.